
ప్రజాశక్తి
గురువారం 1 ఆగస్టు 2024
పేజీలు 8





సిఎం సారు ఇటు చూసేరా..?

- జిల్లాను వేధిస్తున్న అనేక సమస్యలు - నేడు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నంద్యాల జిల్లాలో ఏళ్ల కాలంగా సమస్యలు తిష్ట వేశాయి. దీంతో జిల్లా వాసులకు అనేక తిప్పలు తప్పడం లేదు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సారి నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారు. గురువారం శ్రీశైలం మల్లికార్జుడిని దర్శించుకున్న అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు వద్ద జలహారతి ఇవ్వనున్నారు. సిఎం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా సమస్యలపై స్పందిస్తారని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

కార్యాలయాలకు నిధులు శూన్యం

నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కార్యాలయాలన్నిటినీ తాత్కాలిక భవనాల్లో ఏర్పాటు చేశారు. నంద్యాల ఆర్ఎఆర్ఎస్ ల్యాబరేటరీలో కలెక్టర్, జెసి కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అక్కడ మూడు గదుల్లోనే పాలన సాగుతోంది. చాలా వరకూ కార్యాలయాలన్నిటినీ గదుల కొరత వేధిస్తోంది. సరైన సదుపాయాలు కూడా లేవు. కొత్త జిల్లాలు ప్రకటించినా ఆయా జిల్లాల కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. నిధుల విషయం ఏమైనా ముఖ్యమంత్రి ప్రస్తావిస్తారేమో చూడాలి.

నంద్యాలను ముంచెత్తే నీరు : అధిక వర్షాలు, వరదలు వచ్చాయంటే చాలు నంద్యాల పట్టణాన్ని వరద నీరు ముంచెత్తుతున్నాయి. నంద్యాల చుట్టూ కుందు నది, చామకాల్వ, మద్దిలేరు ప్రవహిస్తున్నాయి. వాటికి రిటైనింగ్ వాల్స్ లేకపోవడంతో వాటిలోని వరద నీరు పట్టణంలోని ఇళ్లలోకి చేరుతున్నాయి.

ధాన్యం కొనుగోళ్ల సమస్య : ప్రతి ఏడాది పంట రైతుల చేతికి వచ్చాకా కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సాగని జొలదరాసి, తెలుగు గంగ లైనింగ్ పనులు

కోవెలకుంట్ల మండలం జొలదరాసి పైలెట్ ప్రాజెక్టుకు 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేసినా (మిగతా 3లో..)

పింఛన్ల పంపిణీలో

పురోగతి లేకపోతే చర్యలు

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో పింఛన్ల పంపిణీలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా స్పెషల్ ఆఫీసర్లను, ఎంపిడిఒలను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. మొదటి రోజు 99 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి పింఛన్ల పంపిణీపై జిల్లా, మండల సాధికారలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో కొన్ని మండలాలలో ఉదయం 11, 12 గంటలకు కూడా పింఛన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. ఈసారి ఆ విధంగా జరిగినట్లయితే సంబంధిత మండలాల ఎంపిడిఒలు, మండల స్పెషల్ అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా పెన్షన్ పంపిణీ చేసే అధికారులను ఈరోజు పిలిపించుకుని ప్రతి గ్రామంలో ఉదయం 6 గంటలకే (మిగతా 3లో..)



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

డిఎస్‌పిల బదిలీలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

డిఎస్‌పిలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డోన్ డిఎస్‌పి వై.శ్రీనివాస రెడ్డిని, కర్నూలు డీఎస్పీ కె.విజయ శేఖర్, నంద్యాల డీఎస్పీ ఎన్.రవీంద్రనాథ్ రెడ్డిలను బదిలీ చేస్తూ హెడ్ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సిఐడి డీఎస్పీగా ఉన్న పి.శ్రీనివాసులును డోన్ డీఎస్పీగా బదిలీ చేశారు. కర్నూలు దిశ డీఎస్పీగా ఉన్న జె.బాబు ప్రసాద్‌ను కర్నూలు డీఎస్పీగా బదిలీ చేశారు. తిరుమల లా అండ్ ఆర్డర్ డీఎస్పీగా ఉన్న కె.శ్రీనివాసాచారిని కర్నూలు దిశ డీఎస్పీగా నియమించారు. ఆళ్లగడ్డ డీఎస్పీగా ఉన్న షేక్ షర్ఫుద్దీన్‌ను రెండో బెటాలియన్ ఎసిగా బదిలీ చేశారు. ఆత్మకూరు డీఎస్పీ ఎ.శ్రీనివాసరావును నెల్లూరు ఎస్బీ డీఎస్పీగా బదిలీ చేశారు. మూడో బెటాలియన్ ఏసి ఆర్.రామాంజి నాయక్‌ను ఆత్మకూరు డీఎస్పీగా నియమించారు.



నేడు శ్రీశైలంలో సిఎం పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి, ఎమ్మెల్యే
- సున్నిపెంట హైస్కూల్ ఆవరణలో ప్రజావేదిక

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు శ్రీశైలంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ జి.రాజకుమారి, ఎస్‌పి ఆధిరాజ్ సింగ్ రాణా, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిలు సంబంధిత అధికారులతో కలిసి సిఎం పర్యటన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం హెలిప్యాడ్ నుండి ముందుగా ప్రత్యేక కాన్వాయి ద్వారా రోడ్డు మార్గాన శ్రీశైలం చేరుకుని స్వామి, అమ్మ వార్ల దర్శనం చేసుకుంటారని తెలిపారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన శ్రీశైలం ఆనకట్టకు చేరుకొని జలాశయం వద్ద కృష్ణమ్మకు జలహారతికి ఇవ్వనున్నారని చెప్పారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. అక్కడ నుండి కుడిగట్టు జలవిద్యుత్తు కేంద్రం సందర్శిస్తారన్నారు. అనంతరం సున్నిపెంట హైస్కూలు ఆట స్థలంలో నిర్వహించే ప్రజావేదికలో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ విజయవాడ నుండి సున్నిపెంట హెలిప్యాడ్ గ్రౌండ్‌కు ట్రైలర్ రన్ నిర్వహించి గగనతలంలో కాసేపు చక్కర్లు కొట్టి వెళ్లినట్లు చెప్పారు.



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు



రూ.2లక్షల విలువైన మద్యం పట్టివేత

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అక్రమంగా తరలిస్తున్న రూ.రెండు లక్షల విలువైన మద్యాన్ని పట్టుకున్నామని కర్నూలు నాలుగో పట్టణ సిఐ శంకరయ్య తెలిపారు. స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కర్నూలు జిల్లా ఎస్పి బిందు మాధవ్‌కు వచ్చిన సమాచారం మేరకు కర్నూలు ఎస్‌డిపిఒవిజయ శేఖర్ ఉత్తర్వుల మేరకు బుధవారం ఉదయం 08.30 గంటల సమయంలో కర్నూలు టౌన్, కల్లూర్ మండలం, సంపత్ నగర్ ఆర్చి వద్ద మహీంద్రా బొలెరో మాక్సిమో వాహనం తనిఖీ చేశామన్నారు. ఈ ట్రాలీలో రవాణా చేస్తున్న కర్నాటకకు చెందిన 52 అట్ట పెట్టెలో



రూ.1,99,530 విలువ కల 90ఎంఎల్ పరిమాణం కల 4,992- ఒరిజినల్ ఛాయిస్, డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు బయటపడ్డాయన్నారు. వీటిని రవాణా చేస్తున్న కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం, టి.గోకుల పాడుకు చెందిన బోయ పూలజాను, బోయ అజేయుడు, బోయ అంజిలను అదుపులోకి తీసుకొని వారిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. వారి వద్ద నుండి వాహనంతో పాటు లిక్కర్ బాక్సును, హోండా షైన్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

1న ఇంటిదగ్గరే పింఛన్ల పంపిణీ: ఎంపిడిఒ

ప్రజాశక్తి-చిప్పగిరి

పింఛన్ పొందుతున్న లబ్ధిదారులకు వారి ఇంటి దగ్గరికి సచివాలయ అధికారులు వచ్చి పింఛను అందజేస్తారని ఎంపిడిఒ బరేన్ సాహెబ్ తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకటవ తేదీన ఉదయం ఆరు గంటలకే పింఛన్ అందజేసే కార్యక్రమం మొదలవుతుందన్నారు. పింఛన్



అందుకుంటున్న వారంతా కూడా సచివాలయాలకు రానవసరం లేదన్నారు. ఒక రోజులో పింఛన్లు పంపిణీ పూర్తవ్వాలని సచివాలయ అధికారులకు ఆదేశించారు. అనారోగ్యంతో ఆసుపత్రులలో ఉన్న వారికి మాత్రమే ఒకరోజు వెసులుబాటు ఉంటుందన్నారు. దీనిని అందరూ గమనించాలన్నారు.

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 191/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

P.Razak and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. P.Razak, S/o,P.Khasim, Muslim, aged about 33 years, W/as-Police Constable, (Court), Hyderabad.H.No: 5/142, AdivappaMatamGudi, Yemmiganur, Kurnool.
2. P.BandeNawaz, s/o P.Shankarappa, Hindu, aged about 46 years, W/as- S.G.T M.P.P.School, Devibetta (V), Yemmiganur, Kurnool.H.No: 1-418-3-C, YMK Colony, Adoni.
3. R.Hussain Basha, S/o R.UsmanBasha, Muslim ,Aged about 34 years W/as Police Constable, Nandavaram P.S, Nandavaram(M), Kurnool. H.No: Kambadhaldinne, Maseed Backside.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.25,224/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.A. No. 225/2021 in O.S.No. 1022/2021

కె. సునీల్ .... అర్జీదారు/వాది

ఎదురి

ఎన్. రాజా, తండ్రి లేట్ ఎన్. దేవరాజు,
ఇంటి నెం. 2/16-3, బాలాజీ నగర్,
కర్నూలు సిటి. ... రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాడెంటు/ప్రతివాదికి ఆర్డర్ 38 రూలు 5 C.P.C. ప్రకారం నోటీసులు

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం వగైరాలు రాగోరి దావా దాఖలు చేస్తూ షెడ్యూలు దాఖల ఆస్తిని దావా బాకీకి పూచీగా హాల్ జప్తి కోరి I.A.No. 225/2024గా అర్జీదాఖలు చేసినాడు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 14-08-2024వ తేది పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవెలెను లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

<u>షెడ్యూలు :</u> House bearing D.No. 2/16-3 Constructed in Plot No. 141 land in Sy.No. 113 approved L.Dis No. 18/71 situated in mamidala-padu Village, Stantanpuram Grampanchayath within the limits of Kurnool Corporation, within Sub-Regn and Regn of Kurnool bounded by : **EAST :** House No. 2/16-2, Constructed in plot No. 142, **WEST :** Plot No. 140, **NORTH :** 30 Feet Road, **SOUTH** : Land in Sy No. 114.

<u>Measurements :</u> East - West: 30 feet or 9.1440 mts.
North-South : 45 feet for 13.7160 mts.
Total Extent : 150 Sq. Yards.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

జె. లక్ష్మీనారాయణ
అర్జీదారు/వాది పరం, అడ్వకేటు,
కర్నూలు.

అర్ధాంతరంగా ముగిసిన మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

పట్టణంలోని వార్డుల అభివృద్ధి పనుల సమస్యలపై తీర్మానాలు ఆమోదాలపై కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేస్తే వైస్ చైర్మన్. వైసిపి కౌన్సిలర్లు టిడిపి కౌన్సిలర్లు మధ్య వాగ్వాదానికి రాజకీయ పార్టీల నిలయంగా కౌన్సిల్ సమావేశం మలుచుకున్నారు. బుధవారం మున్సిపల్ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ రఘు అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్ సమావేశం టిడిపి, వైస్ చైర్మన్. వైసిపి కౌన్సిల్ సభ్యుల మధ్య గందరగోళం నెలకొనడంతో అర్ధాంతరంగా సభ ముగిసింది. ముందుగా వైస్ చైర్మన్ డి.నజీర్‌అహ్మద్ మాట్లాడుతూ అజెండా లోని కొన్ని అంశాలను వాయిదా వేస్తున్నామని తెలుపుతూ,ఈ రోజు ఒక విచిత్రమైన పరిస్థితి వచ్చిందని, గత మూడున్నర సంవత్సరాలుగా చెన్నకేశవ రెడ్డి దయ, దాక్షిణ్యాలతో కౌన్సిలర్లుగా గెలిచి, ఈ రోజు ఏదో ఘన కార్యం సాధించిన్నట్లుగా టిడిపిలోకి వెళ్ళారని తెలిపారు. టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్, కౌన్సిల్ సభ్యులు లేచి తీవ్ర అభ్యంతరం తెలుపుతూ ఎవరి దయ, దాక్షిణ్యాలతో కౌన్సిలర్లుగా గెలవలేదని అది



అధ్యక్షత వహించిన చైర్మన్ రఘు-వాగ్వాదానికి దిగిన టిడిపి కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్

కేవలం ప్రజలచేత ఎన్నుకున్న కౌన్సిల్ సభ్యులని ఎదురుదాడి చేశారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటు తరువాత వార్డుల అభివృద్ధి కాంక్షించి టిడిపిలో చేరారని తెలిపారు. వైసిపి ఇంచార్జి బుట్టా రేణుక గతం లో టిడిపి నుండి వైసిపిలోకి చేరలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుత వైస్ చైర్మన్ తండ్రి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కీ.శే , బషీర్ అహ్మద్ టిడిపిలో నుండి వచ్చిన వారే కదా అని సూటిగా ప్రశ్నించారు. అర్ధాంతరంగా ముగిసింది. టిడిపి సభ్యులు పూర్తి అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, పట్టణ అభివృద్ధికి మాత్రమే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కావాలి తప్ప, ఇక్కడ ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా సమావేశం నిర్వహించాలని కోరారు. అనంతరం టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ ,టిడిపి కౌన్సిలర్ రామదాసుగౌడ్. టిడిపి తీర్థం పుచ్చుకున్న కౌన్సిలర్లు చంద్రమోహన్ రెడ్డి, అమాన్, ఇషాక్ , ఇద్దరు మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా మా వార్డుల సమస్యల ను ఎన్నిసార్లు కౌన్సిల్ సమావేశాలలో అడిగిన వార్డు అభివృద్ధికి నోచుకోలేదని అందుకే టిడిపి లోకి చేరామని తెలిపారు

సి బెళగల్ తహసీల్దార్ గా ఐ విజయ శ్రీ

సి బెళగల్ :సి బెళగల్ మండలం తహసీల్దార్ గా ఐ.విజయ శ్రీ ను జిల్లా యంత్రాంగం నియామకం చేసినట్లు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడి అయ్యింది. నేడు సి బెళగల్ కు చేరుకొని రెవిన్యూ సిబ్బంది సమక్షంలో బాధ్యతలు స్వీకరించనున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 185/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

T.Esther Rani,and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. T.Esther Rani, W/o KS Kaladhar, Hindu, aged about 61 years, W/as, Multi HealthAssistant, MedicalCentre, PrimaryHealth Centre, Nandavaram(V), Kurnool H.No: 1/1611, Gandhi Nagar,Yemmiganur, Kurnool.
2. A.Suseela, W/o T.Shanth Raju, Hindu, aged about 51 years, W/as, Multi HealthAssistant, MedicalCentre, PrimaryHealth Centre, Kalludevakunta, Kurnool. H.No:13/229,SC Colony, Yemmiganur.
3. G Chandrasekhar, S/o G Yellamkurappa, Hindu ,Aged about 39 years H.No:1/2219, Weavers Colony, Yemiganur, Kurnool(D).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,25,281/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 186/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

G.Maruthi and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. G.Maruthi, S/o,Venkatesulu, Hindu, aged about 38 years, R/o H.No: 17-837-2587, Adoni, Kurnool (Dt).
2. G.RamaMohan, S/o G.Krishna Murthy, Hindu, aged about 34 years, W/as AssistantBranch Manager, Panjab NationalBank, Raichur, Karnataka. H.No:17/2647, KranthiNagar,Adoni.
3. AM Nagaraju, S/o AM Ramudu, Hindu , Aged about 49 years W/as Engineering Trackman, STNC, Guntakal,Anantapur(Dt). H.No:21/404/318, Adoni, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,32,997/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసిన విసి ఎన్‌టికె నాయక్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని బుధవారం రాయలసీమ వర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి వైస్ ఛాన్సలర్ అనేక సమస్యలను తీసుకువచ్చారు. వర్సిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని మంత్రి జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఇంచార్జ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు కూడా ఉన్నారు.

పథకాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలందరూ వినియోగించుకోవాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులైన రైతులకు పండ్ల మొక్కలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. 18 గ్రామాల రైతులకు దాదాపు 8530 పండ్ల మొక్కలు జామ, నిమ్మ, మోసంబి, దానిమ్మ, కొబ్బరి మొక్కలు కేంద్ర ప్రభుత్వం తరుపున ఉచితంగా పంపిణీ చేశామన్నారు

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 194/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

B.Naresh Babu and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. B.Naresh Babu, S/o B.Giddaiah, Hindu, aged about 27 years, H.No: 2-89, BC Colony, Palakurthy(V), Devanakonda(M), Kurnool(Dt).
2. M.Sujatha, W/o M.Rangaswami, Hindu, aged about 31 years, HNo:1-179, Mottu Street, Gonegandla(M), Kurnool(Dt).
3. M.Surendra Babu, So M.Savarappa, Hindu , Aged about 35 years W/as, Junior Technical Oficer, TB P Division, Adoni(M), Kurnool(Dt) H.No:1-90, Iron Banda(V),Gonegandla(M), Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,07,872/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 196/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

M.Sumangali, and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. M.Sumangali, W/o, M.Adinarayana, Hindu, aged about 48 years, H.No:5-2310, Lakshmi Peta,Yemmiganur(M) , Kurnool(Dt).
2. K.ManoharBabu, S/o K.Rajarathnam, Hindu, aged about 33 Years, W/as,SGT, MPPSchool, Omnagar(V), Peddakadubur(M), Kurnool. H.No:9-776, NTR Colony, Yemmiganur(M), Kurnool.
3. B.Abdul Khallel, S/o B.Badesab, Muslim aged about 58 Years, W/as-Telephone Mechanic, B S N L Office, Yemmiganur, Kurnool. H.No: 18-609, Quibla Colony, Yemmiganur.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.34,761/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

పెద్ద పెండికల్ సర్పంచికి న్యాయం చేయాలి

- ఎస్ఐ ఎర్రిస్వామిని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

పెద్దపెండికల్ సర్పంచికి న్యాయం చేయాలని పెద్ద పెండేకల్ గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచుల సంఘం నాయకులతో కలిసి ఆదోని తాలూకా పోలిస్ స్టేషన్‌ను ముట్టడించారు. అత్యాచారయత్నం ఘటనలో ఆదోని జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్ద పెండెకల్ సర్పంచి జయమ్మను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచుల సంఘం నాయకులు పరామర్శించారు. బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సర్పంచిపై అత్యాచార యత్నం , హత్యా ప్రయత్నం జరగడం దురదృష్ట కరమని బాధ్యులు తలారి నరసింహులు పై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో సర్పంచిపై దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐ ఎర్రిస్వామిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిర్లక్ష్యం చేస్తే మా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర హోమ్ శాఖ మంత్రిని కలిసి న్యాయం కోరతామని తెలిపారు. సర్పంచుల సంఘం నాయకులు , బాధితురాలి బంధువులతో కలిసి ఆదోని తాలూకా పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ఆందోళన చేశారు. నిందితున్ని అరెస్టు చేసి, ఎస్ఐ ఎర్రి స్వామిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో తాలూకా స్టేషన్ సిఐనిరంజన్ రెడ్డి నిందితున్ని రేపటిలోగా అరెస్టు చేస్తామని , ఎస్ఐప్రవర్తన పై ఉన్నతాధికారులకు రిపోర్ట్ పంపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె .శ్రీనివాసు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై.రామచంద్రుడు, పంచాయతీరాజ్ చాంబర్ జిల్లా నాయకులు మహబూబ్‌బాషా, సర్పంచుల సంఘం జిల్లా కార్యదర్శులు రంగారెడ్డి, సర్పంచ్ల సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షులు సుధాకర్ , సర్పంచుల సంఘం నాయకులు లక్ష్మన్న, శివప్ప, కేశన్న, రాముడు పాల్గొన్నారు.

అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక సీజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కర్నూలు మండలం, ఈ తాండ్రపాడు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 140 టన్నుల ఇసుకను సీజ్ చేశామని జిల్లా గనులు , ఖనిజ వనరులు శాఖ డిడి టి.రాజశేఖర్ అన్నారు. బుధవారం తెల్లవారు జామున నిర్వహించిన తనిఖీల్లో ఈ అక్రమ నిల్వలను గుర్తించామన్నారు. ఈ ఇసుకను ప్రభుత్వ అవసరాల కోసం సంబంధిత శాఖల నుంచి తగిన రుసుమును కట్టించుకుని సరఫరా చేసామన్నారు. ఈ తనిఖీల్లో మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మురహరి, సిబ్బంది శంకర్ పాల్గొన్నారు.

నేడు తెలుగుగంగకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న తెలుగు గంగ ప్రధాన కాలువకు నేడు సాగునీరు విడుదల చేయనున్నట్లు గంగ అధికారిక వర్గాల సమాచారం. రైతులు సాగు చేసిన పంటలకు సాగునీరు అందించేందుకు విబిఆర్ నుండి తెలుగు గంగ ప్రధాన కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిసింది.

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 178/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder.
...DISPUTANT

-Vs-

A.Veeresh and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. A.Veeresh, S/o A.Siddappa, Hindu, aged about 32 years, H.No:1-143, Kosigi, Kurnool(D).
2. H.Narendra,S/o H.Narasimhulu, Hindu, aged about 31 Years, W/as,Associate(CS&S)SBI, RBO-VAO-V111,Gulbarga, Karnataka. H.No:4/107-1, Near Eswar Temple, Kosigi.
3. B.Suryanarayana,S/o B.PeddaNarasaiah, Hindu,aged about 40 Years, W/as, School Assistant,ZP High School,Jammapuram(V), Kosigi(M), Kurnool(D).H.No:3/249, Kosigi, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.75,098/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

హంద్రీనీవాకు వెంటనే నీళ్లు వదలాలి

- హైవే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి- దేవనకొండ

కృష్ణా పరివాహక ప్రాంతాలలో అదేవిధంగా తుంగభద్ర బేసిన్‌లో కురిసిన వర్షాల వలన ఇప్పటికే కృష్ణ, తుంగభద్ర నదుల మీద ఉన్న ప్రాజెక్టులను నిండి శ్రీశైలం ప్రాజెక్టు కూడా గేట్లు ఎత్తారని, హంద్రినీవాకు నీళ్లు వదులక పోవడం రాయలసీమ ప్రాంత రైతాంగానికి తీవ్ర నష్టదాయకమని, వెంటనే హంద్రీనీవాకు నీళ్లు వదలాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్ బాషలు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ఇప్పటికే శ్రీశైలం రిజర్వాయర్ నుండి గాలేరు నగరి, వెలుగోడు రిజర్వాయర్, తెలుగంగ తదితర సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం హంద్రీనీవాకు నీళ్ల విడుదల చేయలేదని, దీని కారణంగా కర్నూలు-గుంటూరు హైవే రోడ్డు మార్గం నిర్మిస్తున్న కాంట్రాక్టర్ బ్రాహ్మణ కొట్కూరు దగ్గర హంద్రీనీవా కాలువపై దారి మళ్లింపు నిర్మాణం చేయడం వలన ఆటంకం ఏర్పడిందన్నారు. జూన్ చివరినాటికి రోడ్డు మళ్లింపు నిర్మాణం పూర్తి చేసి నీటిపారుదల శాఖకు అందజేస్తామని హామీ ఇచ్చిన హైవే కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యం వలన నేటికీ నిర్మాణం పూర్తి కాకుండా హంద్రీనీవా నుండి నీటి విడుదలకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో హైవే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

టిడిపి నాయకుడికి ఎమ్మెల్యే కెఇ పరామర్శ

ప్రజాశక్తి- క్రిష్ణగిరి : మండల కేంద్రంలోని స్తోత్రం ఎర్రగుడి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడు సుంకన్న బ్రెయిన్ స్ట్రోక్ అనారోగ్యంతో గత నెల రోజుల నుంచి బాధపడుతూ ఉండడంతో విషయం తెలిసిన వెంటనే పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్ గ్రామానికి చేరుకొని బుధవారం సుంకన్న స్వగ్రాహానికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తక్షణమే ఆదుకుంటామన్నారు. మరోవైపు మెరుగైన ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పేదలకు ఆపద వస్తే.. మరుక్షణంలో టిడిపి ప్రభుత్వం స్పందించి పలుసార్లు సాయం చేస్తుందని గుర్తు చేశారు. కర్నూలు జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆలంకొండ నబి సాహెబ్, కర్నూలు జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి ఎల్వీ ప్రసాద్,క్రిష్ణగిరి మండలం అధ్యక్షుడు కటారు కొండ మర్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

చింతమానుపల్లె ఎత్తిపోతలకు ఎమ్మెల్యే జలహారతి

ప్రజాశక్తి - సి బెళగల్

మండలంలోనీ పోలకల్‌లో గల చింతమానుపల్లి ఎత్తిపోతలకు తుంగా భద్రనది గుండ్రేవుల పంపుహౌస్ దగ్గర కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి బుధవారం జలహారతి చేశారు. ముందుగా జలహారతి చేపట్టి నది ప్రవాహం పెరిగడంతో ఎగువకు నీళ్లు సరిపడా ఉన్నాయని ఇరిగేషన్ యంత్రాంగం సూచన మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లుపేర్కొన్నారు. ఎత్తిపోతలను సమన్వయంతో వినియోగించు కోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను కోరారు. కార్యక్రమంలో నాయకులు సోమేశ్వర రెడ్డి, తిమ్మప్ప, భీమన్న, ధనుంజయ, బాబు, గంగన్న, గంపరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పించన్ల పంపిణీలో

పురోగతి లేకపోతే చర్యలు

మొదటి పేజీ తరువాయి..

పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలు పెట్టి 99 శాతం పూర్తి చేయాలని చెప్పాలన్నారు. 1, 2 తేదీల్లో రెండు రోజులు మాత్రమే పెన్షన్ పంపిణీ ఉంటుందని, తర్వాత పెన్షన్ పంపిణీ చేసేందుకు యాప్ పని చేయదని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌కు సంబంధించి అవసరమైన నగదును బ్యాంకుల నుంచి ఈ రోజు సాయంత్రంలోపు విత్‌డ్రా చేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. నగదును విత్‌డ్రా చేసుకోవడంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఒలు, సబ్ కలెక్టర్ ఈ అంశంపై తమ డివిజన్‌లోని ఎంపిడిఒలు, స్పెషల్ ఆఫీసర్లతో మాట్లాడి పర్యవేక్షణ చేయాలన్నారు. బయోమెట్రిక్ డివైస్‌లు ఎక్కడ్కైనా తక్కువగా ఉంటే మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడి బయోమెట్రిక్ డివైస్‌లను అడ్జస్ట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో పెన్షన్లు ఎన్ని ఉన్నాయి, ఒక్కొక్కరికి గరిష్టంగా ఎన్ని పింఛన్లను పంచాలనేది మ్యాపింగ్ చేశారు. గత నెలలో ఆలస్యంగా పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించిన మండలాలు ఈసారి సమయానికి పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించే విధంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని సంబంధిత మండలాల ఎంపిడిఒలను, మండల స్పెషల్ అధికారులను, మునిసిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. కోసిగి, హొళగుంద, మంత్రాలయం, కౌతాళం, పెద్దకడబూరు, హాలహర్వి తదితర మండలాల్లో ఒక్కొక్కరికి 50 మంది కంటే ఎక్కువ కేటాయించడంతో పింఛను పంపిణీ చేసే అధికారుల పరిధిలో 50 మంది నుండి గరిష్ఠంగా 60 మంది వరకు పెన్షన్ పంపిణీ చేసే విధంగా మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంపిణీ చేయని పింఛన్లను ఎందుకు ఇవ్వలేదో కారణాలను తెల్పాలని, ఆ మొత్తాన్ని 2,3 రోజుల్లో రెమిటెన్స్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిఆర్‌డిఎ పిడి సలీం బాషా, ఎల్‌డిఎం రామచంద్రరావు పాల్గొన్నారు.

సిఎం సారు ఇటు చూసేరా..?

మొదటి పేజీ తరువాయి.. ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. భూసేకరణ కూడా జరగలేదు. ఆళ్లగడ్డ, శిరివెళ్ల, చాగలమర్రి, రుద్రవరం మండలాల్లో తెలుగు గంగ లైనింగ్ పనులు ముందుకు సాగడం లేదు. ప్రతిసారీ పాలకులు చెబుతున్న హామీలు మాటలకే పరిమితం అవుతున్నాయి. ఆళ్లగడ్డ మండలం ఈ.జంబులదిన్నె సమీపంలోని వక్కిలేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.5.60 కోట్లు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఆ గ్రామం నుంచి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైవేకు రావాలంటే 8 కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి వస్తోంది.

పారిశుధ్యం అధ్వాన్నం..రోడ్లు గుంతలమయం

మహానంది మండలంలో ముఖ్యంగా పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. గుంతల మయమైన రహదారుల సమస్య, తాగునీటి సమస్య, మండలంలో వాగులపై బిడ్జి నిర్మాణం సమస్యలు మండలాన్ని వెంటాడు తున్నాయి. గ్రామాల్లో చెత్త వేసేందుకు డంపింగ్ యార్డులు లేక పోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఎన్నో సంవత్స రాలుగా ఈ సమస్యలు ఉన్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.

నిర్మాణానికి నోచని శివపురం వంతెన

కొత్తపల్లి మండలంలో శివపురం వంతెన నిర్మాణం సాగడం లేదు. సంవత్సరాలు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు పట్టించు కోవడం లేదు. వర్షాలు వస్తే ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. మండలం లోని అన్ని గ్రామాల్లో చినుకు పడితే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. ఎత్తిపోతల పథకాలు నిరుప యోగంగా ఉండటంతో నీరు ఉన్నా రైతుల పొలాలకు సాగునీరు అందడం లేదు.

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 184/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder.
...DISPUTANT

-Vs-

K.Gadilinganna and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 5 గురికి కోర్టు నోటీసు

1. K.Gadilinganna, S/o, K. Eranna, Hindu, aged about 67 years, R/oH.No: 5/487, MS Nagar, Yemmiganur(M) ,,Kurnool(Dt).
2. G.Devendra,S/o G.Hanumanthu, Muslim, aged about 42 years,W/as- SGT, MPP School, Sugur(V), Mantralayam (M), Kurnool(Dt). H.No:5/481-A, MS Nagar, Yemmiganur(M) ,Kurnool(Dt).
3. S.Sudheer Kumar, S/o S.Nagaraju, Hindu , Aged about 31 years W/as Constable, Ministry of Home Affairs, Govt of India.H.No:Sc colony, Parlapalle(V), Kurnool.
4. K.Sikinder,S/oK. Dowlasaheb, Hindu, aged about33years, H.No:14/130, Katike Street, Yemmiganur, Kurnool.
5. UM.Narasimhulu,S/o, UM.Narasappa, Hindu, aged about 59 years, W/as-Asst Depot Clerk, A P SRTC,Yemmiganur(M), Kurnool(Dt).H.No: 5-975,Ms Nagar, Yemmiganur, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,45,781/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 5 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE
DEPUTY REGISTRAR OF CHITS
(0/0 DISTRICT REGISTRAR),
AT KURNOOL
ARBITATION CLAIM PETITION
NO. 177/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder.
...DISPUTANT

-Vs-

P.Nabi Sab and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 6 గురికి కోర్టు నోటీసు

1. P.Nabi Sab, S/o, KhajaUsheni, Muslim, aged about 56 years, H.No: 6-63, Kambaladinne(V), Peddakadubur(M), Kurnool(Dt).
2. M.Urukundappa,S/o M.Narasimhulu, Hindu, aged about 43 years, W/as Telugu Pandit,Z P H School, Karumanchi(V),Aspari(M),Kurnool. H.No:9/502, NTR Colony, Yemmiganur.
3. P.Razak, S/o P.Kaseem, Muslim ,,Aged about 33 years W/as-Police Constable, Intelligence Department, IDNO:4580, Hyderabad. H.No:511/1006, SAP Camp, Kurnool.
4. R.Hussain Basha, S/o R.UsmanBasha, Muslim, aged about 34 years, W/as Police Constable, Police Department, IDNO:3203, Nandavaram (M), Kurnool. H.No:1-5-1, Kambaladinne(V), Peddakadubur(M), Kurnool(Dt).
5. K. Ramanna,S/o, K. Thippanna, Hindu, aged about 48years, H.No: 1/2355-20-2-1, Shilpa Estates, Yemmiganur, Kurnool.
6. P.Hussain,S/o P. Dastagiri, Hindu aged about, 44 Years, H.No:1-3351, SMT Colony, Yemmiganur(M), Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,43,371/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 6 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం : మంత్రి


మంత్రి బీసీకి సమస్యలను తెలుపుతున్న ప్రజలు

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల నుండి వినతులు వెల్లువెత్తాయి. ప్రతి ఒక్కరి నుండి వినతిపత్రాలను తీసుకుని, వాటిని నిశితంగా పరిశీలించి, సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 300లకు పైగా వినతిపత్రాలు మంత్రికి అందాయి. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ ప్రజలు తెచ్చిన వినతిపత్రాల్లోని సమస్యలను ఏయే శాఖకు చెందినవో గుర్తించి, వాటిని సంబంధిత అధికారులకు పంపి తక్షణమే పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు గత ఐదేళ్లలో ఎదుర్కొన్న ఇబ్బందులు వినతుల రూపంలో వెల్లువెత్తుతున్నాయని, వాటన్నింటినీ తగిన కాలంలో తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఆర్థిక స్వావలంబన పెంచేందుకే మహిళా మార్ట్

- మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంచేందుకే మహిళా మార్ట్ ఏర్పాటు చేసినట్లు మైనార్టీ మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో మహిళా మార్ట్‌కు మున్సిపల్ చైర్మన్‌తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎస్ఆర్‌బిసి కాలనీ అభివృద్ధికి, మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసమే ఇక్కడ మార్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్ఆర్‌బిసి కాలనీకి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన కాలనీ ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి మున్సిపల్ కమిషనర్‌కు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఎస్ఆర్బిసి కాలనీలో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నిరంజన్ రెడ్డి, టిడ్కో ఇంజనీరు రాజశేఖర్, మున్సిపల్ రమణమూర్తి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అంకిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు డిప్యూటీ ఇంజనీర్ జయభారత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


మహిళా మార్ట్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- అధికారుల తీరుపై కౌన్సిలర్లు ఆగ్రహం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల కౌన్సిల్ సమావేశం బుధవారం వాడి వేడిగా సాగింది.. కౌన్సిల్ సభ్యులు సమావేశంలో అధికారులకు ప్రశ్నల వర్షం కురిపించారు. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాగా అజెండాలో పొందుపరచడం పట్ల మున్సిపల్ చైర్పర్సన్ షేక్ మాబున్నిసా అభ్యంతరం తెలుపుతూ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఎప్పుడు లేని సంప్రదాయాన్ని ఎందుకు తెస్తున్నారు.. అజెండా తయారు చేసేటప్పుడు ఛైర్మన్ దృష్టికి తేరా..? అజెండా అంశాలపై ముందు ఛైర్మన్‌తో చర్చించరా..? కర్బలతో అజెండా అంశాలు పంపడం ఏమిటి' అని ఛైర్మన్ ప్రశ్నించారు. అధికారుల చర్యలను ఆమె తప్పు పట్టారు. కౌన్సిల్ సభ్యులు వార్డ్ సమస్యలను అధికారుల దష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కషి చేయాలని సూచించారు. అనంతరం 26 అంశాలు కౌన్సిల్ ఆమోదంకు ఉంచగా రెండు మినహా అన్ని ఆమోదం పొందాయి.

లారీ కార్మికులకు న్యాయం చేయాలి

- సమ్మె విరమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

డోన్ నియోజకవర్గంలో లారీ డ్రైవర్లకు న్యాయం చేయాలని, గత వారం రోజులుగా వారు చేస్తున్న సమ్మెను విరమించేలా డిసిఎల్ ప్రత్యేక చొరవ తీసుకుని లారీ యజమానులతో చర్చలు చేపట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం, ఉపాధ్యక్షులు తోట మద్దులు, కె.మహమ్మద్ గౌస్, లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్మికులు వేతనపెంపు కోసం యాజమాన్యాలకు కార్మికులకు మధ్య ఒప్పందం జరుగుతుందని, ఆ సమయం పూర్తయిన నాటి నుండి సమ్మె నోటీసు ఇచ్చి దాదాపు రెండు నెలలు కావస్తుందన్నారు. అయినా యాజ మాన్యం సమస్యలపై స్పందించక పోవడంతో లారీ కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. కార్మికుల సమ్మెను విరమింప చేసేందుకు చర్యలు చేపట్టాలని లారీ యజమానులతో చర్చించి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఏసురత్నం

ప్రతి ఉద్యోగికీ విరమణ తప్పనిసరి

- ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం చాగలమర్రిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని గొడిగెనూరు పంచాయతీ కార్యదర్శి గుత్తి దస్తగిరి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దస్తగిరి దంపతులను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు, డిఎల్‌డిఒ జుబేదా, గొడిగెనూరు సర్పంచ్ సంజీవరాయుడు, ఎంపిటిసి పత్తి నారాయణ, ఎంపిడిఒ సూర్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చిన్నవంగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం జీవయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, ఎంఈఓలు అనురాధ, న్యాంతులప్పు చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఎస్‌టియు, పిఆర్‌టియు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.


దస్తగిరి దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అనాథ మహిళ మృతి

- 'ఆ నలుగురు' ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలం బుగ్గానపల్లి గ్రామంలో స్థానికంగా, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకుని జీవిస్తున్న ముంతాజ్ (32) టీబీ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలికి సమీప వ్యక్తులు ఎవరూ లేనందున చుట్టుపక్కల వారు అంత్యక్రియలు నిర్వహించాలని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరు బాషాకు తెలిపారు. వన్నూరు బాషా సంస్థ సభ్యులతో కలిసి బేతంచెర్లలోని ముస్లిం స్మశాన వాటికలో ఇస్లాం ఆచారాల ప్రకారం మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ నలుగురు స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు, నాగేశ్వర రెడ్డి, లక్ష్మీరాఘవ, అక్బర్, వెంకటేశ్వర్లు, సద్దాం, యుసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సస్పెండ్

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని కొండపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు రాజు నాయక్‌ను సస్పెండ్ చేసినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాజు బుధవారం తెలిపారు. రాజు నాయక్‌పై చీటింగ్ కేసు నమోదు కావడం, విధులకు హాజరు కాకపోవడం, విద్యార్థి గణేష్‌ను కొట్టినట్లు స్పందనలో తల్లిదండ్రులు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేసి సస్పెండ్ చేశారని చెప్పారు.


మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పశు సంవర్ధక శాఖ ఎడిలు

మంత్రి బీసీని కలిసిన ఏడీలు

ప్రజాశక్తి - సంజామల

రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని పశు సంవర్ధక శాఖ ఏడీలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా ఎవిహెచ్‌ల పరిధిలోని పలు సమస్యలను ఏడీలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో సంజామల మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ మోహన్ రావు, బనగానపల్లె ఏడి డాక్టర్ మారుతి సకారం కోయిలకుంట్ల ఏడి డాక్టర్ కేవీ బ్రహ్మం, పశు వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

- పని చేయని గుత్తేదారులను బ్లాక్ లిస్టులో పెట్టండి : ఎమ్మెల్యే కోట్ల

ప్రజాశక్తి - బేతంచర్ల : సమావేశాల్లో ప్రజల సమస్యలను సమీక్షించడమే కాకుండా వాటి పరిష్కారం కోసం ప్రణాళిక బద్ధంగా అడుగులు వేద్దామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ సిహెచ్ శేషాచలం రెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిలర్ల సమావేశానికి ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియల్ సభ్యునిగా హాజరయ్యారు. అనంతరం కౌన్సిలర్లు తెలిపిన సమస్యలపై ఎమ్మెల్యే మాట్లాడారు. కుక్కలు, ఆవులు, జింకలు, పందుల బెడద ప్రతిచోట ఉన్న విషయమేనని, దీనిని ప్రణాళికబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి జలజీవన్ మిషన్ ద్వారా 2025 జనవరి నాటికి బేతంచెర్లతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు సరఫరా జరుగుతుం దన్నారు. పనులు చేయడంలో నిర్లక్ష్యం వహించే గుత్తేదారుల వివరాలను బ్లాక్ లిస్టులో పెట్టి వారికి నోటీసులు ఇచ్చి వేరే వారితో పని చేయించు కోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను టిడిపి కౌన్సిలర్లు, నాయకులు నగర పంచాయతీ ఆవరణలో గజమాలతో సత్కరించారు. అలాగే టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఆయా సమావేశాల్లో కోట్ల చిత్రమ్మ, ఎరుకల చెరువు శివ, రాఘవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, సుధాకర్ చౌదరి, తిరు మలేష్ చౌదరి, సోమశేఖర్ రెడ్డి, మధు, ఆంజనేయులు, మోహన్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ ఉదయమే చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సచివాలయ ఉద్యోగులు నేడు ఉదయమే సచివాలయాలకు చేరుకుని వారికి కేటాయించిన వార్డుల్లో 6 గంటల్లోపు ప్రతి ఇంటికి వెళ్లి లబ్దిదారులకు పింఛను పంపిణీ చేయాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్ టి నిరంజన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపడుతున్నట్లు చెప్పారు. లబ్దిదారులు 1, 2వ తేదీలలో ఎక్కడికి వెళ్లకుండా ఇండ్ల వద్దనే ఉండాలని సూచించారు. **రుద్రవరం :** రుద్రవరం మండలంలో నేడు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు మొత్తం కలుపుకొని 6352 మంది పింఛన్ లబ్దిదారులు ఉన్నారని చెప్పారు.

రాయలసీమ దానకర్ణుడు బుడ్డా వెంగళ రెడ్డి

- నంద్యాల జిల్లాకు బుడ్డా వెంగళరెడ్డి పేరును నామకరణం చేయాలి : బిసి రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

రాయలసీమ దానకర్ణుడిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన మహనీయుడు బుడ్డా వెంగళ రెడ్డి పేరును నంద్యాల జిల్లాకు నామకరణం చేయాలని కర్నూలు ఉమ్మడి జిల్లాల టెలికాం మాజీ అడ్వైజర్ మెంబర్, బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలోని రేనాటి గడ్డగా పేరు ప్రఖ్యాతలు గాంచిన ఉయ్యాలవాడ మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో నారపురెడ్డి, వెంకటమ్మ దంపతుల సంపన్న కుటుంబంలో 1840లో బుడ్డా వెంగళ రెడ్డి జన్మించారని తెలిపారు. బుడ్డా వెంగళరెడ్డి దానధర్మాలకు రాయలసీమలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని చెప్పారు. 1866లో రాయలసీమలో డొక్కల కరువు ఏర్పడినప్పుడు బుడ్డా వెంగళరెడ్డి అన్నదానం, గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఆకలి తీర్చారని తెలిపారు. పేదల కడుపు నింపుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి అప్పటి మద్రాస్ ప్రభుత్వం విక్టోరియా బంగారు పతకాన్ని బుడ్డ వెంగళ రెడ్డికి బహూకరించారని చెప్పారు. మద్రాస్ కౌన్సిలర్ సభ్యునిగా చేర్చి సన్మానించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ అన్నదాతగా పేరు ప్రఖ్యాతులు గాంచిన బుడ్డా వెంగల్ రెడ్డి పేరును నంద్యాల జిల్లాకు నామకరణం చేయాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు.


మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

విలువిద్యతో ఏకాగ్రత : డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

విలువిద్యలో పాల్గొంటే విద్యార్థులకు ఏకాగ్రత పెరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆర్చరీ విభాగంలో ఒలంపిక్స్ లో పాల్గొంటున్న బొమ్మదేవర ధీర స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఆర్చరీ క్రీడలో రాణించాలని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి ఆర్చరీ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విజయవాడకు చెందిన ధీరజ్‌ను ఆదర్శంగా తీసుకొని వచ్చే ఒలంపిక్స్ నందు కర్నూలు జిల్లా క్రీడాకారులు ఆర్చరీ విభాగంలో పాల్గొని చరిత్ర సృష్టించాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడారంగంలో రాణించాలని సూచించారు. అనంతరం జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్యతో పాటు ఆర్చరీ శిక్షకుడు వంశీ కృష్ణతో కలిసి గెలపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కర్నూలు జిల్లా అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అర్చరీ టాలెంట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు డాక్టర్ శంకర్ శర్మ మెడల్స్, ప్రశంసపత్రాలను అందజేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణిస్తారని తెలిపారు. కర్నూలు ముఖ్య నగరాలకు అనుసంధానంగా ఉన్నందున కర్నూలు అన్ని రకాలుగా ఈప్రభుత్వంలో అభివృద్ధి చెందుతుందన్నారు .



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-హాల హర్వి

ప్రభుత్వం నిరుపేద లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహ నిర్మాణాలు వేగవంతంతో పూర్తి చేయాలని హౌసింగ్ పిడి శివమూర్తి లబ్ధిదారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామాలలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గృహ నిర్మాణ బిల్లులను సత్వరమే మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా గృహ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్నగృహాలు బేస్ మట్టంలెవెల్, లెంటల్ లెవెల్, ఆర్‌సి లెవెల్ లో ఉన్న కూడా లబ్ధిదారులు పూర్తి నిర్మాణాలు చేసుకున్నచో వారికి పూర్తి నిధులును ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. త్వరలోనే ప్రభుత్వం గృహాలు లేని నిరుపేదలకు మరల అవకాశం ఇస్తుందని, ఆ సమయంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రబాబు హౌసింగ్ ఎఇ వర్మ తదితరులు పాల్గొన్నారు.



చింతకుంటలో పనులను పరిశీలిస్తున్న పీడీ

నాణ్యతతో కూడిన విద్య,ఆహారం అందించాలి

ప్రజాశక్తి-కౌతాళం: రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం ఎన్నో నిధులు కేటాయిస్తున్నదని, నాణ్యతతో కూడిన విద్య ఆహారం అందించాలని టిడిపి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు పేర్కొన్నారు. మండలం లోని గుడి కంబాలి , గోతులదొడ్డి గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న దుస్తువులు, బ్యాగ్‌లను విద్యార్థులకు అందచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువు కొని ఉన్నతి స్థాయికి చేరుకోవాలని, తమ సొంత గ్రామంతో తోపాటు తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి సహకారం అవసరం వచ్చినా మీ శ్రేయోభిలాషిగా ఉంటానన్నారు. ప్రాంగణం చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని సూచించారు. గ్రామ నాయకులు సర్పంచి మాజీ సర్పంచిలక్కేగోవిందు,గోపాల్, రెనప్ప, బసవ రాజు, గోపాల్, శీను, వెంకటేష్, రిషి, దేవన్న, హాజరత్, మౌను, సోమేష్, వీరేష్,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పందికోన రిజర్వాయర్ చేపల వేలం

స్వల్పంగా పెరిగిన ఆదాయం

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండలం కొత్తపల్లి ,పందికోన గ్రామ పరిధిలోని 1200 ఎకరాలలో పందికోన రిజర్వాయర్ ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది పందికోన రిజర్వాయర్ చేపల వేలం పాటను గాజులదిన్నె మత్స్యశాఖ అధికారులు నిర్వహిస్తారు. బుధవారం పత్తికొండ మండల పరిషత్ కార్యాలయంలో 2024-2025 పందికోన రిజర్వాయర్ చెరువును గాజులదిన్నె మత్స్యశాఖ అధికారి చంద్రయ్య అధ్యక్షతన చేపల వేలంపాటను నిర్వహించారు. చేపలవేలంలో ముగ్గరు పాటాదారులు పాల్గొన్నారు. సర్కార్ వారు రూ.3,43,638లతో వేలంపాటను ప్రారంభించారు. విజయసాయి పాటదారుడు 3,49,000 పోటీపడి చేపల వేలంను దక్కించుకున్నారు. వేలంపాట దగ్గర ఎలాంటి ఆటంకాలు కలగకుండా పత్తికొండ అర్బన్ సిఐ మురళీమోహన్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఇన్‌ఛార్జి ఇఒఆర్‌డి మునిస్వామి, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ వసంత, సహాయ మత్స్యశాఖ పర్యవేక్షణ అధికారి బాలరాజు, పందికోన సెక్రెటరీ స్వాతి, విఆర్ఒ కేశన్న తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో పలువురు సిఐలు బదిలీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఉమ్మడి జిల్లాలో పలువురు సిఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డిఐజి కె .ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. రేంజ్ పరిధిలో మొత్తం 35 మందిని బదిలీ చేయగా కర్నూలు ఉమ్మడి జిల్లాకు సంబంధించి పలువురు సిఐలు ఈ బదిలీల జాబితాలో ఉన్నారు.

కర్నూలు జిల్లా పరిధిలో: తిరుపతి రెడ్ శాండల్ టాస్కోఫోర్సులో పనిచేస్తున్న కె.శ్రీరామును ఆదోని వన్ టౌన్ కు, ఆదోని వన్ టౌన్ లో పనిచేస్తున్న ఎస్.తేజమూర్తిని కడప చిన్న చౌకుకు, ఏపీ జెన్కో లో పనిచేస్తున్న పివి సూర్యమోహన్ రావును ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు, ఇక్కడ పనిచేస్తున్న డి గోపిని కర్నూలు విఆర్ కు, నంద్యాల వీఆర్ఎస్ పి లో ఉన్న బి సుదర్శన్ రెడ్డిని ఎమ్మిగనూరు టౌన్ కు, ఇక్కడ పనిచేస్తున్న బి.మధుసూదన్ రావును కర్నూలు విఆర్ కు, విఆర్‌లో ఉన్న ఎ.గంగాధర్ ను గోనెగండ్లకు, ఇక్కడ పనిచేస్తున్న ఎ.రామకష్ణయ్యను కర్నూలు విఆర్‌కు, కడప సిసిఎస్ లో పనిచేస్తున్న శ్రీనివాస్ నాయక్‌ను ఆలూరుకు, ఇక్కడ పనిచేస్తున్న బి.వెంకటేష్‌ను, కర్నూలు విఆర్‌కు, తిరుపతి జిల్లా భాకరాపేటలో పనిచేస్తున్న డి.మస్తాన్‌వలిని ఆస్పరికి, ఇక్కడ పనిచేస్తున్న ఎస్ హనుమంతప్పను కర్నూలు విఆర్‌కు, ఆదోనిలో ట్రాఫిక్‌లో పనిచేస్తున్న బిఎ మంజునాథ్‌ను కోసిగికి, ఇక్కడ పనిచేస్తున్న ప్రసాదును కర్నూలు విఆర్‌కు, కడప జిల్లా కాజీపేటలో పనిచేస్తున్న రామాంజులను మంత్రాలయం కు, ఇక్కడ పనిచేస్తున్న కె.ఎరిసావలిని కర్నూలు విఆర్‌కు, కర్నూలు సిసిఎస్‌లో పనిచేస్తున్న జివి నాగరాజరావు ను కర్నూల్ టూ టౌన్ కు, ఇక్కడ పనిచేస్తున్న జి.ఇంతియాజ్ బాషాను కర్నూల్ విఆర్‌ఎస్‌పికి బదిలీ చేశారు.

నంద్యాల జిల్లాలో: నంద్యాల సోషల్ మీడియా సైబర్ క్రైమ్ విభాగంలో పనిచేస్తున్న సిఎం.రాకేష్ ను రూరల్ పిఎస్ కు, డోన్ టౌన్‌లో పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్‌ను నంద్యాల విఆర్‌కు, అనంతపురం జిల్లా, గుత్తి లో పనిచేస్తున్న ఎం వెంకటరామిరెడ్డిని నంద్యాల జిల్లా ప్యాపిలికి, ఇక్కడ పనిచేస్తున్న జి సుధాకర్ రెడ్డిని నందికొట్కూరు రూరల్ సర్కిల్ కు, కర్నూలు జిల్లా పత్తికొండ యుపిఎస్‌లో పనిచేస్తున్న వై.ప్రవీణ్ కుమార్ రెడ్డిని నందికొట్కూరు యుపిఎస్‌కు, ఇక్కడ పని చేస్తున్న జి.ప్రకాష్ కుమార్‌ను నంద్యాల విఆర్‌ఎస్‌పికి, నంద్యాల ఎస్‌బిఐటులో పనిచేస్తున్న డి.వెంకటేశ్వరరావును బేతంచెర్ల యుపిఎస్ కు, ఇక్కడ పనిచేస్తున్న జి.ప్రియతమ్ రెడ్డిని నంద్యాల విఆర్‌ఎస్‌పికు, నంద్యాల సిసిఎస్‌లో పనిచేస్తున్న ఎం.మంజునాథరెడ్డిని ఆత్మకూరు సర్కిల్‌కు, ఇక్కడ పనిచేస్తున్న ఎం.నాగభూషణంను నంద్యాల విఆర్‌ఎస్‌పికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు.

పత్రిక వారధిగా పనిచేయాలి

హనుమంతప్ప సిఐ ఆస్పరి



పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా వ్యవహరించాలి.ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తికి సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు. ప్రజాశక్తి నిజాలను నిర్భయంగా రాస్తూ అందరి అభినందనలు అందుకుంటుంది. ప్రజాశక్తి లాంటి పత్రికలు సమాజానికి అవసరం ప్రజాశక్తి పత్రిక భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్న.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాశక్తి కృషి



నరేష్ ఆచారి నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ ఆస్పరి

నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యలను ప్రభుత్వం,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి ముందుంటుంది. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధిలో భాగంగా 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి శ్రీ మఠం ఆహ్వానం

ప్రజాశక్తి-మంత్రాలయం



ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో జరుగనున్న రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆహ్వానించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో ముఖ్యమంత్రిని కలిసి శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు జ్ఞాపకను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆగష్టు 20న జరిగే రాఘవేంద్రస్వామి పూర్వారాధనకు హాజరు కావాలని కోరారు. పీఠాధిపతుల వెంట శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి ద్వారపాలకులు అనంతస్వామి, ప్రకాష్ రావ్ సూపరింటెండెంట్ పురాణిక రాఘవేంద్ర తదితరులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డితో హెచ్‌హెచ్. సుబుధేంద్ర తీర్థ స్వామీజీ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని శ్రీ స్వామీజీ శేషవస్త్రంతో ఆశీర్వదించి జ్ఞాపికను అందజేశారు.

మినీ గోకులం పై రైతులకు అవగాహన కల్పించండి

పశువుల వైద్యాధికారి కష్ణ నాయక్

ప్రజాశక్తి-మద్దికేర

మినీ గోకులంపై రైతులకు అవగాహన కల్పించాలని పశుసంవర్ధక శాఖ సిబ్బందికి తెలిపినట్లు పశువుల వైద్యాధికారి కృష్ణ నాయక్ తెలిపారు. మండల కేంద్రమైన మద్దికేరలో పశుసంవర్ధక ఆఫీసులో నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతి రైతుకు మినీ గోకులం అందే విధంగా చూడాలన్నారు. రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది అరుణ కుమారి, భారతి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- నందవరం

వర్షాకాలం మొదలైనందున గ్రామాల్లో పారిశుధ్య పనులపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎంపిపి లక్ష్మీదేవమ్మ అన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యశాఖ అందుకు తగినట్లు అధికారులకు సూచనలు అందించాలన్నారు. వైద్యశాఖ ప్రతి గ్రామంలో వారానికి ఒకసారి ఒక పంచాయతీని తీసుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని పరీక్షించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఒక ఒక్కోసారి తక్కువ, ఒకసారి ఎక్కువ వర్షపాతం నమోదు అవుతున్నందున సరైన పంటలు వేసుకోవాలని రైతులకు సూచనలు అందించి, పురుగుమందులు వాడే విధానాన్ని కూడా రైతులకు క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా తెలియజేసి రైతులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు రాకున్నా హాజరు వేసుకుంటున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, వాటిపైన మండల సూపర్వైజర్లు పర్యవేక్షణ లోపం ఉందన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూసుకునే బాధ్యత ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై ఉందని, తాగునిటీ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఎల్‌సి ఎత్తిపోతల ద్వారా చెరువులు, కుంటలు నింపుకొని తాగు, సాగుకు ఉపయోగించుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే తక్షణమే మండల స్థాయి అధికారులకు నివేదికలు అందించి, సమస్యలను పరిష్కారానికి కషి చేయాలని తెలిపారు. ఎంపిడిఒ కిరణ్ మోహన్‌రావు, పిఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఎఇలు జయన్న, వెంకటరాముడు, ఇర్ఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఎపిఎం వీరన్న, ఎంఇఒ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నందవరం ఎంపిపి

ఎనిమిది గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల


8 గేట్ల ద్వారా నీటిని విడుదల చేసిన దృశ్యం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి నీటి ప్రవాహం తగ్గింది. మంగళవారం రాత్రి 9 గంటల నుండి బుధవారం ఉదయం 11 గంటల వరకు పది గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ఉదయం 12 గంటల నుండి 8 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువకు 2,23,768లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు బుధవారం విడుదల చేశారు. మూడు గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 2, 77, 285లక్షల క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా స్వల్పంగా 16,256వేల క్యూసెక్కులు కలిపి 2,93,813లక్షల క్యూసెక్కుకుల నీరు చేరింది. అదే సమయానికి జలాశయ నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకొని 884.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 212.9198 టీఎంసీలుగా ఉంది. కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలలో 24,917వేల క్యూసెక్కుల నీటితో 14.586 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని, ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో 35,315వేల క్యూసెక్కుల నీటితో 17.667 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్‌కు 60,232వేల నీటిని విడుదల చేశారు. అలాగే శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 24,083వేల క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 1600ల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దిగువ సాగర్‌కు 2,84,000లక్షల క్యూసెక్కులు విడుదల చేశారు. జలాశయం నుండి మొత్తము 3,09,683లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

చిరుత సంచారం - ప్రజల్లో ఆందోళన

- అధికారులను చరవాణిలో సంప్రదించగా స్పందించని వైనం

ప్రజాశక్తి - మహానంది

మహానంది గ్రామ శివార్లలో చిరుత పులి సంచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. మహానంది గ్రామ శివార్లలో సోమ, మంగళవారం రాత్రి సమయాల్లో చిరుత సంచరించి తమ పెంపుడు జీవాలను పట్టుకొని వెళ్లిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. నాలుగు రోజుల నుండి మహానంది గ్రామ శివారులోని ఈశ్వర్ నగర్ కాలనీ చివరి లైన్‌లో మళ్లీ చిరుత రాత్రి సమయాల్లో సంచరిస్తుంది. గ్రామస్తుల తమ ఇళ్ల ముందు కట్టేసుకున్న మేకలు, కుక్కలను తీసుకెళ్తుంది. గుంపులుగా చేరి కేకలు వేయడంతో చిరుత అడవిలోకి పారిపోయిందని గ్రామస్తులు తెలిపారు. 20 రోజులుగా కంటి నిండా కునుకు లేకుండా రాత్రి సమయాల్లో పిల్లాపాపలతో బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నామని వాపోయారు. ఈ చిరుత సంచారం గూర్చి మహానంది అటవీ శాఖ ఎఫ్‌బిఓ అధికారికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని తమ ఫోన్ నెంబర్లు బ్లాక్ లీస్ట్‌లో పెట్టారని ప్రజలు వాపోయారు. మా ప్రాణాలకు చిరుత వల్ల హాని జరిగితే అటవీశాఖ రేంజర్, అటవి శాఖ అధికారులే కారణం అవుతారని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రాంతమంతా అడవికి ఆనుకొని ఉన్నందున చిరుత సంచరిస్తుందని అటవీ శాఖ ఉన్నతాధికారి కొట్టిపారేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. మహానంది క్షేత్ర పరిసరాల్లో, గ్రామ శివార్లలో రెండు నెలలుగా చిరుతపులి సంచారంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అటవీ శాఖ అధికారులతో చర్చించి త్వరితగతిన చిరుతను పట్టుకొని బంధించి తమ ప్రాణాలకు, మూగ జీవాలకు హాని రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటు ఇళ్ల బయట కూర్చున ప్రజలు

వ్యవసాయంలో అభివృద్ధి చెందాలి : ఏడిఏ


పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

చెంచు, గిరిజనులు వ్యవసాయంపై ముందుకు రావాలని ప్రకతి వ్యవసాయ జిల్లా అధికారి నరేంద్ర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. మండలంలోని పాలెం చెరువు గ్రామంలో చెంచు ఆశ్రమ పాఠశాల ఆవరణంలో సే ట్రీస్, కోవెల్, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు 5 లేయర్ మోడల్ పద్ధతిలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రకతి వ్యవసాయ పద్ధతులలో ఐదంతస్తుల పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. వాటితో పాటు మధ్యలో అంతర పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. పండ్ల తోటల పెంపకం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చునని అన్నారు. అనంతరం సేట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం ద్వారా జీవవైవిధ్యం పెరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో 11 మంది రైతులకు గాను 23 ఎకరాలకి మామిడి, సపోటా, నిమ్మ, జామ, కొబ్బరి, ఎర్రచందనం, మహాగని, సీతాఫలంతో కలిపి 4వేల పండ్ల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రకతి వ్యవసాయ అదనపు అధికారి అబ్దుల్ సలాం, ప్రకతి వ్యవసాయ సిబ్బంది ఎస్ఆర్పి నరేంద్ర గౌడ్, నాగరాజ్, సయ్యద్ బాష, సరస్వతీ, సేట్రీస్ సిబ్బంది మద్దయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి : ఎంపిపి

ప్రజాశక్తి - పాములపాడు

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి అని, మనం అంకిత భావంతో ప్రజలకు చేసే పనులే మనకు మంచి గుర్తింపు తెస్తాయని ఎంపీపీ సరోజిని వర్జినయ్య తెలిపారు. పాములపాడు ఈవోపీ ఆర్డిగా పని చేసి పదవీ విరమణ పొందిన శ్రీనివాస్ నాయుడుకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సరోజినీ వర్జినయ్య, ఇన్‌ఛార్జీ ఎంపీడీవో కరుణ సాగర్ వివిధ శాఖల మండల స్థాయి అధికారులు అనురాధ, విమలమ్మ, కష్ణారెడ్డి, మల్లికార్జున, నాగార్జున రెడ్డి, సర్పంచులు చింతల నారాయణ, రామస్వామి, మౌలాలి, నాయకులు మధుసూదన్ రావు ఉపేంద్ర రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాసులు నాయుడు తన ఉద్యోగ ప్రస్థానంలో సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి అంకితభావంతో ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. అనంతరం శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని చెప్పారు. ప్రతిపక్షానికి, పాలకపక్షానికి సమ న్యాయం చేసేలా అందరికీ ఆమోద యోగ్యంగా విధులు నిర్వహించానని, నా విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన వారికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సచివాలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మహానంది : ప్రతి ఉద్యోగి ప్రజలకు చేసిన సేవలే కీర్తి కిరీటాలు అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటరెడ్డి అన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్‌ఓగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన పెంచలమ్మను బుధవారం ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి వారి విధుల నిర్వణలో నిబద్ధత, నిజాయితీతో చేసిన సేవలు ఎప్పటికీ కీర్తింపబడతాయన్నారు. పదవి విరమణ చేస్తున్న పెంచలమ్మకు శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని, భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ వందన, ఎంపీహెచ్ ఈవో హుస్సేన్ రెడ్డి, ఫార్మటిస్ట్ సుధాకర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







జన్మదినం సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - డోన్

పట్టణంలోని చెరుకూరి వెంకటేష్ నాయుడు 35వ. జన్మదినం సందర్భంగా ఆయన అల్లుడు రానా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్మదినాన్ని పురస్కరించుకొని వృథా ఖర్చులు చేయకుండా లెప్రసీ, అంధుల కాలనీ, ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం చేయచడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జన్మదినం సందర్భంగా పేదలకు, అనాథలకు, వృద్ధులకు అన్నదానం చేయాలని కోరారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల స్వీకరణ : ప్రిన్సిపల్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ, మ్యాథ్స్ విభాగాల్లో అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత, అనుభవం, పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను కళాశాల ప్రిన్సిపాల్‌కు ఈ నెల 7వ తేదీ లోపు చేరేలా కళాశాల అడ్రస్సుకు గాని, ఈమెయిల్ ndkgdc.jkc@gmail.com కు గాని పంపించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

పెద్ద కాల్వలో పూడికతీత పనులు



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి - డోన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డీసిల్టేషన్ డ్రైన్స్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన పట్టణంలోని పెద్ద కాల్వలో పూడికతీత పనులను చేపట్టినట్లు డోన్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ యస్ జయరాం తెలిపారు. పట్టణంలోని పెద్ద కాల్వలో బుధవారం జెసిబి ద్వారా చేస్తున్న పూడికతీత పనులను పర్యవేక్షించారు. పెద్ద కాల్వలో నీరు సక్రమంగా పోయేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రసూల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నేడు ఉదయం 5 గంటల నుండే పింఛన్లు పంపిణీ చేయనునన్నట్లు మున్సిపల్ ఆర్‌ఓ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నందికొట్కూరు పురపాలక సంఘ పరిధిలో ఉన్న 1వ, 14వ సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది ఉదయం 5 గంటల నుంచి డోర్ టూ డోర్ పెన్షన్లు పంపిణీ చేస్తారని ఆమె చెప్పారు. పెన్షన్ దారులు అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు.

అన్న క్యాంటీన్ పనులను త్వరగా పూర్తి చేయాలి


క్యాంటీన్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - డోన్ : అన్నా క్యాంటీన్ పనులను త్వరగా పూర్తి చేయాలని డోన్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ యస్ జయరాం అధికారులను ఆదేశించారు. డోన్ పట్టణంలోని కెవిఎస్ కాలనీలో జరుగుతున్న అన్నా క్యాంటీన్ పనులను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్న కాంటీన్లను ఆగస్టు 15న ప్రారంభిస్తారని తెలిపారు. పనులను పరిశీలించిన వారిలో మున్సిపల్ డిఈ రసూల్, సిబ్బంది ఉన్నారు.

లోక కళ్యాణార్థం అమ్మవారికి చీరె సారే

- ఆలయ ఈవో నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి


అమ్మవారికి చీరసారే సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్య క్షేత్రంలో ఆషాఢ బహుళ ఏకాదశి పండుగ సందర్భంగా బుధవారం నాడు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ధనుంజయ రెడ్డి, కార్యదర్శి అమరావతి ఆధ్వర్యంలో వైభవంగా లోక కళ్యాణార్థము అమ్మవారికి చీరె సారె కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ముందుగా గరుడనంది ఆలయం వద్ద ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన 600 మందికి పైగా భక్తుల ర్యాలీని ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి దంపతులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఓంకార నామ సంకీర్తనలు, కోలాటాలు, భజనలు, శివనామస్మరణలతో ఆలయ మాడ వీధుల గుండా ప్రదక్షిణగా వచ్చినారు. మహానంది క్షేత్రం అంతయూ బాలాజీ సేవా సమితి సభ్యులు మరియు భక్తులచే శివనామస్మరణలతో మారుమ్రోగింది. అనంతరం మహానంది ఆలయంలోనికి సేవా సమితి వారు భక్తిశ్రద్ధలతో వచ్చి మహానందీశ్వరస్వామి, కామేశ్వరీ అమ్మవార్లకు వివిధ రకాల వస్త్రాలు, సౌభాగ్య ద్రవ్యాలు,పట్టుబట్టలను ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి దంపతులు, వేదపండితులు, ప్రధానార్చకులు అర్చకుల సమక్షంలో సమర్పించినారు. ఈ భక్తులు అమ్మవారికి సారే సమర్పించిన అనంతరం అమ్మవారి కి కుంకుమార్చన పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాఠశాల వాటర్ ట్యాంకులో ఉడుత మృతి

- దుర్వాసన నీటిని తాగుతున్న విద్యార్థులు
- ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు


వాటర్ ట్యాంక్ లో మతి చెందిన ఉడత

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మంచినీటి ట్యాంకులో ఉడత మృతి చెందిన సంఘటన కొత్తపల్లి మండలంలో చోటు చేసుకుంది. కొత్తపల్లి మండలంలో ఉన్న ముసలమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పాఠశాల విద్యార్థుల మంచినీటి కోసం మంచి నీటి ట్యాంకు ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకులో ఉడత మృతి చెంది రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకోకపోవడం లేదు. ఈ విషయం పాఠశాల యజమాన్యం, సంబంధిత అధికారులు గానీ పట్టించుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించి ఇలాంటి సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఖాళీ స్థలాల్లో చెత్త వ్యర్థాలు వేయరాదు


మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - డోన్

ప్రజలు ఇళ్లల్లోని చెత్త, వ్యర్థాలు ఘన, ప్లాస్టిక్, ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించే వాటిని ఖాళీ స్థలాలో వేయకూడదని, ఎవరైనా అలా వేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ యస్ జయరాం హెచ్చరించారు. డోన్ పట్టణంలోని 26వ వార్డులో బుధవారం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ యస్ జయరాం మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్త కుప్పలను శుభ్రం చేస్తూ, తడి, పొడి చెత్తను వేరుగా చేసి సున్నము, బ్లీచింగ్ పౌడర్ వేయించాలని అధికారులకు సూచించారు. శిథిలా వ్యవస్థలో ఉన్న బిల్డింగ్‌లను గుర్తించి యజమానులందరికీ నోటీసులు ఇచ్చామని, వాటి వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డిమాలిష్ చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఏఈ.సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కొత్తూరు సుబ్బారాయుడు స్వామి క్షేత్రంలో టిడిపి నాయకులు మిలటరీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్య పనులను నిర్వహించారు. మట్టిని, బండ రాళ్ళను తొలగించి కంకర డస్ట్ కప్పి పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే బిసి, ఎస్సీ కాలనీలలో రోడ్డుపై ఉన్న మురుగు నీరు, బండలను డోజర్‌తో తీసేసి వీధులను శుభ్రం చేశారు.

చెన్నై కాల్వ ద్వారా నీటిని విడుదల చేయాలి : రైతు సంఘం

- త్వరలో నీటిని విడుదల చేస్తాం : టిజిపి ఇఇ


తెలుగు గంగలోకి ప్రవేశిస్తున్న కృష్ణ జలాలు

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు తెలుగు గంగ జలాశయం చెన్నై ప్రధాన కాల్వ గేట్లు తెరిచి నీటిని కిందికి విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జూలైలోనే ప్రాజెక్టులలోని నీరు వృథాగా సముద్రం పాలవుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు నీటిని కిందికి ఎప్పుడెప్పుడు విడుదల చేస్తారని, పంట సాగు ఇప్పటికే ఆలస్యమైందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయమై టీజీపి ఇఇ వెంకటేశ్వర్లును అడగగా.. వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్లో 4.41 టీఎంసీల నీరు వచ్చి చేరిందని తెలిపానట్లు చెప్పారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మీదుగా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి వి.బి. ఆర్(వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) లోనికి నీటి ప్రవాహం ఇంకా కొనసాగుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 2 లేదా 3 తేదీల్లో నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు టిజిపి వివరించారని నాయకులు తెలిపారు.

యనగండ్ల తిమ్మప్ప కొండలో అక్రమ సాగులు

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోనీ తిమ్మప్ప కొండలో హైస్కూల్ నిర్మాణం, జగనన్న కాలనీ సమీపంలో కొందరు బడాబాబులు అక్రమంగా ప్రవేశించి అక్రమ సాగు చేపట్టారు. అడిగేవారు లేరని ఏటా కొంత తవ్వుతూ అర ఎకరం ఉన్న భూమి ప్రస్తుతం ఐదారు ఎకరాలు దాటింది. అక్రమ సాగులు చేసుకొని ప్రభుత్వ ఆస్తులను ఒకరిద్దరు మాత్రమే అనుభవించడం ఏ పాటిదని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఆదమరిస్తే కొండ భూములు అధిక స్థాయిలో ఆక్రమణలు జరిగే అవకాశం ఉందని మరీ కొందరు భావిస్తున్నారు. జిల్లా అధికారులు దృష్టి సారించాలని ప్రజా సంఘాలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

మా అనుమతి లేకుండా తొలగించొద్దు సర్పంచులు

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండలంలో గ్రామాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్‌మ్యాన్, స్కూళ్లలో వంట మనుషులను, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను మా అనుమతులు లేకుండా తొలగించొద్దంటూ సర్పంచులు విజయలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, శ్రీరాములు డిమాండ్ చేశారు. బుధవారం పత్తికొండ ఎంపిడిఒకు రామారావుకు గ్రామ సర్పంచులు విజయలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, శ్రీరాములు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందిస్తూ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వైసిపి నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు - నంద్యాల.

O.S. No. 470/2020

కె. నాగరాజు ... వాది

V/s

ఎం. పాములేటి Died by Lrs. ... ప్రతివాది

1) ఎం.పార్వతి, భర్త కీ॥శే॥ పాములేటి వయస్సు 59 సం॥,
2) ఎం. ప్రసునా, తండ్రి కీ॥శే॥ పాములేటి
3) ఎం. ప్రణీత్, తండ్రి కీ॥శే॥ పాములేటి
అందరినివాసము : ఇ.నెం.29/178-హెచ్-ఎ1, మేడపైన, 2వ అంతస్తు, వినాయక నగర్, స్టేట్ బ్యాంక్ కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా.

వాది తనకురావలసిన మొత్తం కొరకు ప్రతివాదులు అయిన మీ పై దావా దాఖలు చేసికోర్టు ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారా సమన్లు మీకు పంపినా మీరు తీసుకొనలేదు అని దావా విషయమును మీకు ప్రతికా ముఖముగా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు పాలించినారు. కావున మీరు పై దావా విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 21-08-2024న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా కాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని పక్షమున మీ పరోక్షమున దావాను తీర్మానింతురు అని తెలుపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 21-08-2024

పి. చంద్రశేఖర్‌రావు,
యస్. మల్లికార్జున
న్యాయవాదులు,
సెల్ : 9346926776

E-Procurement Short Tender Notice

Dhone Municipality, R.S Road, Dhone,
Telephone No 08516 - 223281,
e-mail id: mc.dhone@cdma.gov.in

E-Tender :

Tender Notification No:- 04,05,06,07/2024/ General Fund/E1, Box Tender 01,02,03/2024/General Funds/E1,Dt.31/07/2024 of Dhone Municipality

Name of the Grant	General Funds 2024-25.
No. of work	2 No's 1st Call (Short Tender 7 Days) 2 No's 1st Call 3 No's Box Tender
Last date and time of receipt of Tenders	**07.08.2024, Time: 5.30 P.M** **16.08.2024, Time: 5.00 P.M**

E-Tender Website : https://tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications / Communication : mc.dhone@cdma.gov.in
Note: Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
Contact: No's: 9949588370 & 9949588372.

Further details can be seen @ e-procurement market place at **www.tender.apeprocurement.gov.in.**

Sd/-(Dr.S.Jayaram)
Commissioner
Dhone Municipality

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 179/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

Abdul Rahim and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 2 గురికి కోర్టు నోటీసు

1. Abdul Rahim H.A, S/o,H.AbdulTawab, Muslim, aged about 43 years, H.No:16/324, Gonegandla Road, Yemmiganur, Kurnool.
2. M.Chandrasekhar Reddy, S/o M.Satyanarayana Reddy, Hindu, aged about 31 Years,H.No:4-45, V Thimmapuram(V), Mantralayam(M), Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,06,489/-అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 2 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 175/2021

BETWEEN: M/S Shriram Chits India(P) Ltd, Yemmiganur, Represented by its Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

K.Fareeda Begum and others ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 2 గురికి కోర్టు నోటీసు

1. K.Fareeda Begum, W/o K.Md.Yousuf, Muslim, aged about 47 years, R/o H.No: 18/520, Qubila Quarters, Yemmiganur(M), Kurnool(Dt).
2. N.Rahamathullah,S/o N.AllaBakash, Muslim, aged about 57 years,W/as Ecise Head Constable, Kurnool(Dt). H.No:17/232,CB Colony Near SNS School, Yemmiganur, Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,64,089/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 2 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No.1022/2021

K.సునీల్. ...వాది

(ఎదిరి)

N. రాజా తండ్రి లేట్ ఎన్.దేవరాజు
ఇంటి నం.2/16-3, బాలాజీ నగర్,
కర్నూలు సిటి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.1,34,866/-లు ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 14-08-2024వ తేదీ పగలు 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

జె.లక్ష్మీనారాయణ,
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.412/2021

పెరవలి రామలింగారెడ్డి ... వాది

Vs

పాలాడి విజయశేఖర్ రావు,
S/o. గురువయ్య,
హెల్త్ సూపర్ వైజర్, P.H.C,
ఉయ్యాలవాడ (V&M),
H.No. 8-7-30, బాలాజీ స్ట్రీట్,
ఆళ్లగడ్డ (T&M), నంద్యాల (జిల్లా).
... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబరు దావాలో ప్రతివాది పై ప్రామిసరీ నోటు బాకీ మొత్తం రాగోరి దావా దాఖలు చేసి ఉన్నారు. కావున మీరు 05-08-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించగలరని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 05-08-2024

పి. నాగేశ్వరరెడ్డి,
వాది తరపున న్యాయవాది,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P. No. 30/2023

1) సుంకుగారి నాగేశ్వర రెడ్డి,
S/o. చంద్రశేఖర్ రెడ్డి, వయస్సు 48 సం॥
2) సుంకుగారి చంద్రశేఖర్ రెడ్డి,
S/o. సుబ్బారెడ్డి, వయస్సు 75 సం॥
3) సుంకుగారి హిమసుతి,
D/o. నాగేశ్వర రెడ్డి, వయస్సు 21 సం॥
4) దుద్దెల క్రిష్ణా మోహన్ రెడ్డి,
S/o. సూర్యనారాయణ రెడ్డి, వయస్సు 36 సం॥
5) దుద్దెల లక్ష్మినారాయణ రెడ్డి,
S/o. రామిరెడ్డి, వయస్సు 67 సం॥
6) సుంకుగారి రామ సుబ్బారెడ్డి,
S/o. సంజీవ రెడ్డి, వయస్సు 62 సం॥,
అందరిది గోపాయ పల్లె గ్రామం,
రాజుపాలెం మండలం, కడప జిల్లా. **... పిటిషనర్స్**

V/S

1) వంకదార సుబ్బారావు @ వంకదార వెంకట సుబ్రమణ్యం, S/o. చలపతిరాయుడు, వయస్సు 62 సం॥ H.No. 13-81, Now H.No. 7-34, మెయిన్ బజార్, చాగలమర్రి గ్రామం మరియు మండలం నంద్యాల జిల్లా. **... 1 వ రెస్పాండెంట్**

1వ రెస్పాండెంట్ కు క్రెడిటర్ I.P. నోటీసులు

పిటీషనర్స్, రెస్పాండెంట్ అయిన నీపై క్రెడిటర్ I.P. దాఖలు చేసి ఉన్నందున సదరు I.P. లో నీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా 13-08-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా కాని, మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల నీకు పరోక్షంగా పిటీషన్ తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా :13-08-2024

ఇట్లు
బి. నీలకంఠేశ్వరం,
కె. వెంకటేశ్వర్లు,
పిటీషనర్స్ పరం అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.

సిఫార్సులకే పెద్ద పీట

ప్రజాప్రతినిధుల లేఖల ఆధారంగానే -అవినీతి అధికారులకు కీలక స్థానాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్
ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం హయాంలో అవినీతి అధికారులను పక్కన పెడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆచరణలో మాత్రం ఎక్కడా అలాంటి చర్యలు తీసుకోలేదు. అవినీతి మరకలు కలిగిన అధికారులకు కీలక స్థానాలు కేటాయించడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయి. ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు ఇచ్చిన వారికి ఆయా మండలాలను స్థానాలు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ టి రంజిత్‌బాష బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బదిలీ అయిన తహాశీల్దారులను సొంత జిల్లాకు వచ్చి రిపోర్ట్ చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 34 మంది తహాశీల్దారులకు స్థానాలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో గతంలో అదే డివిజన్‌లో పని చేసినటువంటి వారికి స్థానాలను కేటాయించ రాదని సిసిఎల్ఎ ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా జిల్లాలో అదే డివిజన్లో పని చేసిన తహాశీల్దార్లకు అక్కడ మండలాల్లోనే పోస్టింగ్ ఇవ్వడం పట్ల పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. కొంతమందిని తమకు కావాల్సిన స్థానాల కోసం పెద్ద ఎత్తున రూ.లక్షల్లోనే ముడుపులను అటు అధికార పార్టీ నేతలకు ఉన్నతాధికారులకు ముట్ట చెప్పినట్లు కూడా సమాచారం. అవినీతి మరకలు ఉన్న తహాశీల్దార్లకు కూడా కీలకమైన మండలాలను కేటాయించారు.

జిల్లాలో తాసిల్దార్లకు కేటాయించిన మండలాల వివరాలు

కర్నూలు కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారిగా పి.రాజేశ్వరిని నియమించారు. మెజిస్ట్రేరియల్ సెక్షన్ సూపర్డెంట్ గా నాగేశ్వరి దేవి, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరిన్‌టెన్‌డెంటుగా వెంకటేశ్వర్లు ల్యాండ్ రిఫార్మ్స్ , కెఆర్‌సి సెక్షన్ సూపరిన్‌టెన్‌డెంట్‌గా వేణుగోపాల్, కర్నూల్ ఆర్‌డిఒ ఆర్ సిసి తహాశీల్దార్ వేణుగోపాల్ నియమితులయ్యారు.కర్నూల్ ఆర్‌డిఒ కార్యాలయ ఏవో వేణుగోపాల్ కలెక్టరేట్ ఎఒ ల్యాండ్ రిఫార్మ్స్ ఇన్చార్జిగా ఎ. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. కర్నూల్ రూరల్ తహాశీల్దారుగా రమేష్ బాబు కల్లూరు తహాశీల్దార్‌గా ఆంజనేయులు, కోడుమూరుకు వెంకటేష్ నాయక్ సి బెలగల్ కు విజయశ్రీ, గూడూరుకు రామాంజనేయులు కర్నూలు అర్బన్ కు రామాంజనమ్మ,, ఓర్వకల్ కు వెంకటరమణ వెల్దుర్తికిచంద్రశేఖర్ వర్మ, ఆదోని ఆర్‌డిఒ ఎఒ వసుంధర ఆదోని తహాశీల్దారుగా శివరాముడు నియమితులయ్యారు. పెద్ద కడుబూరుకు శ్రీనాథ్, కౌతాలానికి మల్లికార్జున స్వామి, మంత్రాలయానికి రవి, కోసిగి నిత్యానంద రాజు, ఎమ్మిగనూరుకు శేషు పని నందవరంకు శ్రీనివాసులు గోనెగండ్లకు కుమారస్వామి పతికొండ ఆర్డిఓ ఏవో గా సురేష్, దేవనకొండకు జయన్న హోలహర్వి తహాశీల్దార్ గా నజమాబాను ఆలూరుకు గోవింద్ సింగ్, ఆస్పరికి శివశంకర్ నాయక్, క్రిష్ణగిరికి చంద్రశేఖర్, మద్దికేరకు హుస్సేన్ సాహెబ్ పత్తికొండ తహాశీల్దార్ వెంకటలక్ష్మి నియమితులయ్యారు. తుగ్గలి మండల తహాశీల్దార్ గా అక్కడే సూపరిన్‌టెన్‌డెంట్ గా పనిచేస్తున్న నాగరాజు, చిప్పగిరి మండలానికి ఇలిహాజ్ అహ్మద్ లకు స్థానాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వాస్తవాల పత్రిక ప్రజాశక్తి

మూలింటి రాధమ్మ ఆస్పరి సర్పంచి



ఆస్పరి: ప్రజాశక్తి దినపత్రిక 44వ వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. నిరంతరం ప్రజల పక్షాన నిలబడే ప్రజా సమస్యలపై బలమైన వానిని వినిపించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవాలను ప్రజలకు తెలియపరచడం అభినందనీయం రానున్న రోజుల్లో ప్రాజెక్టు మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆశిస్తూ యజమాన్యానికి, సిబ్బందికి, ప్రజాశక్తి జర్నలిస్టులకు శుభాకాంక్షలు.













ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాశక్తి కృషి

హనుమంతు సిపిఎం మండల కార్యదర్శి ఆస్పరి

ప్రజాశక్తి-ఆస్పరి: ప్రజాశక్తి దినపత్రిక ప్రజా సమస్యల అజెండగా ముందుకు సాగుతుంది. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. సమస్యలు ఎన్ని ఉన్నా తన అజెండాను మార్చుకోకుండా ముందుకు వెళుతున్న ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందడం శుభపరిణామం.



ప్రజల గొంతుక ప్రజాశక్తి

కె.మల్లేష్ ,విజేత స్కూల్ కరస్పాండెంట్ ఆస్పరి

ప్రజల గొంతుక ప్రజాశక్తి దినపత్రిక ప్రజాశక్తి 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ సాగుతున్న ప్రజాశక్తి రాబోయే రోజులు మరింత కీలకపాత్ర పోషించాలని కోరుకుంటున్నా.

